
# నవభూమి

జిల్లా అనుబంధం

22 జులై,2025 మంగళవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in



# రేషన్ కార్డు అంటే ఆహార భద్రత

- 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం దేశంలోనే ఒక రికార్డు
- అభివృద్ధి, సంక్షేమం జోడెట్ల మాదిరిగా పరుగులు పెట్టిస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 21:** రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు. అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య రీత్యా



చూసినా, సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు.

కొత్తగా పెళ్లి అయిన వాళ్ళు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు. రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు



పెట్టామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా ఈ పథకం కింద రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇటీవలే తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతులకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు చెల్లించామని వివరించారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడేట్ల మాదిరిగా పరుగులు పెడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20వేల కోట్లతో పనులు చేపట్టామని, విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.






# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ 24న

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి
- నేషనల్ హైవే ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు మార్పు చేయాలి
- వెలుగుమట్ల అర్బన్ పార్కులో సాగునీటి పైప్ లైన్ వేయాలి
- ఖమ్మం నగరంలో రహదారుల విస్తరణ చేపట్టాలి
- ఇళ్ళు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**ఖమ్మం జులై 21 నవభూమి ప్రతినిధి:** రఘునాధపాలెం మండలంలోని చెరువులన్నింటిని ఈనెల 24వ తేదీన ట్రయల్ రన్ వేసి చెరువులు నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న పనులన్నీటిని సత్వరమే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సబ్ స్టేషన్ నిర్మాణం కోసం యన్.పి.డి.సి.యల్ సిఎండి వరుణ్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ అడ్వైజర్ పెంటా రెడ్డి తో మాట్లాడి ఈనెల 24వ తారీఖున ట్రయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై కోడుమూరు గ్రామం వద్ద ఉన్న హై టెన్షన్ లైన్ ను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో డైరెక్టర్ లతా వినోదకు సూచించారు. నేషనల్ హైవే మరియు ట్రాన్స్కో అధికారులు సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వన్యప్రాణులకు త్రాగు నీరు మరియు నర్సరీ మొక్కలకు నీటిని అందించేందుకు కొదమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు పైప్ లైన్లు వేసేలా చర్యలు తీసుకోవాలని. ఆ డిజైన్లను డీఎఫ్ఓ తో సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. ఖమ్మం నగర సుందరీకరణ కోసం రహదారులను విస్తరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చుట్టూ రహదారుల విస్తరణను వ్యక్తిగతంగా పరిశీలించి ఎవరినైనా గృహాలు కోల్పోతే వారికి డబల్ బెడ్రూం ఇల్లులు కానీ ఇందిరమ్మ ఇల్లు కానీ కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు అదేవిధంగా మాస్టర్ ప్లాన్ ను సత్వరమే ఆమోదం పొందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరినారు.

# దళిత బంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## సహకార సంఘ సభ్యులకు రుణాల పంపిణీ



**ఎర్రుపాలెం ,నవభూమి, జూలై 21 :** ఎర్రుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని పాత కొత్త సభ్యులకు సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావులు సోమవారం రుణాలు పంపిణీ చేశారు.పాత,కొత్త సభ్యులు మొత్తం 42 మందికి గాను 35 లక్షలు రూపాయలను సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు,సొసైటీ ఉపా ధ్యక్షులు కడియం శ్రీనివాసరావు ఎర్రు పాలెంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లో జరిగినకార్యక్రమంలో సభ్యులకు రుణ ములు పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరైతులకు వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో విత్తనాలకు, ఎరువుల కొనుగోలుకు, పెట్టుబడులకుఈ రుణాలు ఉపయోగపడతాయని అన్నారు. రైతులు ఈ రుణాలను వ్యవసాయ అవస రాలకు వినియోగించుకొని లబ్ధి పొందాల న్నారు.ఈ కార్యక్రమములో బ్యాంకు మేనేజర్ దివ్య,క్యాషియర్ జానీ,ఏసు బాబు,సంఘ డైరెక్టర్లు,బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అబ్బుగూడెం ఆలయం హుండీలో నగదు చోరీ





**అన్నపురెడ్డిపల్లి జులై 21 నవభూమి:** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో అబ్బుగూడెం గ్రామంలో శ్రీ దాస ఆంజనేయ ఆలయంలో ఆదివారం రాత్రి వేళ తాళాలు పగలగొట్టి హుండీలో ఉన్న ధనాన్ని దొంగలు అపహరించారు. పోలీసు అధికారులు సైతం దొంగల్ని పట్టుకునే పనిలో ఉన్నారు. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, గ్రామస్తులు సైతం తీవ్ర అగ్రహానికి గురవుతున్నారు. ఆలయాన్ని చోరీ చేసిన వ్యక్తులు మునుముందు ఎంతటి దారుణానికైనా పాల్పడే అవకాశాలు ఉన్నాయని, ఆలయంలో భారీ మొత్తంలో నగదును హుండీ పగలగొట్టి అపహరించటంపై గతంలో చోరీలకు పాల్పడిన అగంతకులే చేసి ఉండొచ్చునని గ్రామస్తుల సైతం అనుమానం వ్యక్తం చేస్తున్నారు

## కురుస్తున్న వర్షాలు- వరినాట్లకు సిద్ధమైన రైతులు

**కుత్బుల్లాపూర్ - జూలై 21:(నవభూమి ప్రతినిధి)** గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల దుక్కి దున్ని వరి నాట్లకు సిద్ధమవుతున్నామని నూతనకల్ కి చెందిన కిషన్ అనే రైతు పేర్కొన్నారు. అయితే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విత్తనాలను, ఫెర్టిలైజర్స్ ను అందుబాటులో ఉంచాలని కిషన్ కోరారు.ఆనందంగా ఉంది.

# దళిత బంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలి

- యూనిట్ల అమ్మకం కొనుగోలు చెల్లుబాటు కాదు
- చింతకానిలో దళిత బంధు చెక్కుల పంపిణీ
- దశలవారీగా నగదును సద్వినియోగం చేసుకోవాలి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క








**చింతకాని, నవభూమి, జులై 21:** దళిత బంధు నిధులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్, ప్రణాళికా శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క దళిత బంధు లబ్ధిదారులకు సూచించారు. మండల కేంద్రం చింతకాని రైతు వేదికలో దళిత బంధువుల లబ్ధిదారులకు రెండో విడత దళిత బంధు నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సీఎల్పీ నేతగా సీఎల్పీ నేతగా ఉన్నప్పుడు చింతకాని మండలాన్ని దళిత బంధు పథకానికి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని, లబ్ధిదారులందరికీ నిధుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మండలంలో 3465 మంది దళిత బంధువుల లబ్ధిదారులు ఉన్నారని వారందరికీ నిధులు జమ చేయడం, వారందరికీ రెండవ విడత నగదుజమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటికే లబ్ధిదారులకు అందాల్సిన నగదును కలెక్టర్ల ఖాతాలో జమ చేశామని స్పష్టం చేశారు. దళిత బంధు లబ్ధిదారులు తమ యూనిట్లను అమ్ముకోవడం, ఇతరులు కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఇప్పటికే 250 మంది లబ్ధిదారుల విచారణ పూర్తి చేసి వారికి రెండో విడత నిధులు పొందేందుకు అర్హులుగా నిర్ణయించి చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. రెండో విడత నగదు పొందిన లబ్ధిదారులు ఇతర లబ్ధిదారులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. దళితుల అభ్యున్నతి కోసం ఇస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంబన మన సాధించాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని వివరించారు. అంతకుముందు మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం 20 లక్షల వేయంతో నిర్మించిన పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, కలెక్టర్ అనుదీప్, తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు, మండల అధికారులు జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత, కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టతపై ప్రచారం









**తిరుమలాయపాలెం నవభూమి జూలై 21-** త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ఈరోజు "త్రైతసిద్ధాంత ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞానవేదిక ఖమ్మంకమిటీ - గుండెపూడి కమిటీ" ల ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం లోని పిండి ప్రోలు గ్రామంలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించడం జరిగినది. శ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలి దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేయడం జరుగుతుంది అని, పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు. అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. (శ్రీ కృష్ణ పరమాత్మ ఊరేగింపు చేసిన గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు, రోగ బాధలు ప్రజలకు ఉండవు అని పూర్వం పెద్దలనెడివారు.) కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-ఖమ్మం కమిటీ, గుండె పూడి కమిటీ ల అధ్యక్షులు, సభ్యులు సత్యం గారు, కుమార్ విజయమ్మ, మమత, చెన్న సుజాత, కవిత, కల్పన, ప్రహర్షిని, అలేఖ్య, ఉమేష్, సాయి చరణ్, అరుణ్, శ్రీను, అంజి, శ్రీనివాస్, ఈశ్వర్, సులోచన, అనిత, మమత, శైలజ, రోషిత, స్వాతి, ఉష, సుజాతలు పాల్గొన్నారు

# ఘనంగా ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే జన్మదిన వేడుకలు నిర్వహించిన మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్



**మణుగూరు జులై 21 నవభూమి ప్రతినిధి:** ప్రజా భవన్ నందు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే 84వ జన్మదిన సందర్భంగా ప్రజాభవన్లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఎంపీ రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలనే లక్ష్యంతో అధ్యక్ష పదవి చేపట్టి భారతదేశం అంత తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నటువంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్గే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మార్గదర్శకుడుగా నిలవాలని మనసారా కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భువనగిరి శివ సైదులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య, మండల నాయకులు రామ్ రెడ్డి, కుర్రం రవి,గాండ్ల సురేష్, మానస, సాంబ, సుబ్రహ్మణ్యం, రహీమ్ పాషా, సీతయ్య, మూతయ్య, కృష్ణ, త్రిమూర్తి, నర్సింహా, అప్పారావు, స్వరూప తదితరులు పాల్గొన్నారు

# ఉచిత చేతి పంపు ప్రారంభం



**తల్లాడ, నవభూమి, జూలై 21:** తల్లాడ మండలం తెలగారం గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చేతిపంపును సోమవారం సిడిఏ కార్యదర్శి ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు మంచినీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నా మనీ గ్రామస్తులు తెలియజేయడంతోటి ప్రజల త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం వెంటనే తెలుసుకొని సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా సుమారు 80 వేలు రూపాయలు విలువ గల ఉచిత చేతిపంపు లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చినందుకు గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, కల్లూరు మండలం అధ్యక్షులు రెవరెండ్ తెల్లా ఎ బి నేజర్, ప్రధాన కార్యదర్శి జాన్ పరంజ్యోతి, ఏఐసీసీ నాయకులు నాచుముత్తి సుందర్ రాజ్, తిమొతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

■ నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి

■ తెలప్రోలు రాధాక్రిష్ణ

**ఎర్రుపాలెం,నవభూమి,జూలై 21:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన రోజువారి కూలీల వేతన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాసహాయ కార్యదర్శి తేలప్రోలు రాధా కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని జమలాపురం,కండ్రీక గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాలను నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,వృద్ధాప్య పెన్షన్,మహాలక్ష్మి పథకంకింద మహిళలకు2,500 రూపా యలుఇవ్వాలనిడిమాండ్ చేశారు.భూమి లేని పేదలకు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జమలాపురం,కండ్రిక గ్రామలలో వ్యకాస సంఘంనూతన గ్రామ అధ్యక్ష



కార్యదర్శు లుగా కందుకూరి శ్రీను,పెసరమిల్లి ఇమే లమ్మ,రవి నాయక్,కృష్ణవేణి లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఠామేస్త్రీలు,కూలీలు,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్య దర్శులు నాగులవంచ వెంకటరామయ్య, గామాసు జోగయ్య,వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రభాకర్,వెంకటేశ్వర్లు,రాజు, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# డబ్బున్నోడు గొప్పోడు! లేనివాడు పేదోడా!!

■ కాదు కాదు, మంచి మనసున్నోడు గొప్పోడు

**సెనగ మల్లేష్ / బూర్గంపాడు జులై 21 నవభూమి ప్రతినిధి:** నేటి తరం సమాజంలో డబ్బును సంపాదించాలని, డబ్బు కోసం ఎంతటి దారుణానికైనా వెనుకాడని పరిస్థితి మనం నిత్యం గమనిస్తూనే ఉన్నాం. డబ్బు మీద ఆశతో తీరక లేకుండా సంపాదించాలని ఆయా అక్రమమైన మార్గంలో వెళ్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. ఒకప్పుడు మనిషికి విలువను ఇచ్చేవారు. నేడు డబ్బును చూసి మర్యాద, విలువని ఇస్తున్నారు. పేదవారిని చిన్న చూపు చూస్తూ ధనికులు గొప్పవారిగా పరిగణిస్తున్నారు. డబ్బుంటే అందరూ బంధువులే లేని వాడికి ఎవరూ బంధువులు ఉండరు. ధనికుడు రోజురోజుకీ ధనవంతుడు గానే కొనసాగుతున్నారు. పేదవాడు దిన దినము ఇంకా పేదవాడిగానే మిగిలిపోతున్నాడు. ఈ డబ్బు మనుషులను విడగొడుతుంది. డబ్బు మీద ఆశ కోరిక ప్రీతి ఉన్నోడు బంధువుల రక్త సంబందీకులతో స్నేహితులతో సంబంధాలు తెగ కొట్టుకుంటున్నాడు. డబ్బు అనేది గజం స్థలం కోసం అన్నదమ్ములను విడగొడుతుంది. అక్క చెల్లెలు విడగొడుతుంది. మూడు అంగుళాల నోటు ఆరడుగుల మనిషిని అవలీలగా ఆట ఆడిస్తుంది. బంధానికి బంధుత్వానికి విలువనిచ్చే మనుషులు ఎప్పుడో చనిపోయారు. ఇప్పుడు అంతా డబ్బు.. డబ్బు... డబ్బు, దీనికే విలువ. డబ్బుతో పైకి వచ్చినవాడు డబ్బున్న మనిషికే విలువ ఇస్తాడు. కష్టపడి పైకి వచ్చిన వాడు ప్రతి మనిషికి విలువనిస్తాడు. ఎంతోమంది ఎంగిలితో తడిసిన డబ్బుని కాగితాన్ని పవిత్రంగా భావిస్తున్నారు. డబ్బు పడగొడుతుంది. విడగొడుతుంది, చెడగొడుతుంది, తొడగొడుతుంది. ఒకప్పుడు గుణం చూసి దగ్గరయ్యే వాళ్ళు ఇప్పుడు డబ్బులు చూసి దగ్గరవుతున్నారు. డబ్బులు ఉన్నోళ్లు లేని వారి బంధువులను చూసి మా బంధువులు అని చెప్పుకోటానికి కూడా వెనకాడుతున్నారు. డబ్బున్నోడు ఒక్క ఫోన్ చేస్తే ఎంతటి వారైనా అధికారైన నాయకులైన పనిచేయాల్సిందే. వారి ఇంట్లో ఏ కార్యక్రమానికైనా రావాల్సిందే. ఒక పేదవాడు ఇంటికి వెళ్లి ఆహ్వానం పలికితే తన ఇంటికి రారు. వారి పని చేయరు. ఒకప్పుడు తినటానికి తిండి లేక చాలా ఇబ్బంది పడేవారు. ఇప్పుడు అన్నీ ఉండి కూడా తినటానికి సమయం ఉండటం లేదు. మనిషి డబ్బు మీద ఉన్న వ్యామోహం వల్ల సరిగా తినడం లేదు. డబ్బు మనిషిని మార్చదు. మనిషి నిజ స్వరూపాన్ని



బయటపెడుతుంది. ఈ రోజుల్లో మనిషి సృష్టించిన మనీ(డబ్బు) కున్న విలువ దేవుడు సృష్టించిన మనిషికి లేదు. దేవుడు డబ్బుని వాడుకోవటానికి మనుషులను ప్రేమించడానికి సృష్టించాడు. కానీ మనమే డబ్బును ప్రేమిస్తున్నాం, మనుషులను వాడుకుంటున్నాం. డబ్బు వలన సుఖం పొందవచ్చునని అందరు పిచ్చిగా సంపాదిస్తున్నారు. అధికమైన సొమ్ము ఎప్పటికైనా దుఃఖనే కలిగిస్తుంది. సంపాదించిన ధనాన్ని కాపాడుకోలేక మనశ్శాంతి ఉండదు. ధనం మీద ఆశ పెరిగే కొలది ఆరోగ్యము క్షీణిస్తుంది, బంధువుల ప్రేమ ఆప్యాయతలు అన్నీ దూరమైతాయి. ఎందుకంటే డబ్బు కోసం సంపాదించాలని ఉదయం ఎవరూ ఇంటిలో లేవ కుండానే బయటకు వెళ్లి అందరూ పడుకున్నాక వస్తూ ఉంటారు కదా. మనిషికి డబ్బు ఎంతైనా ఉండొచ్చు కానీ సాటి మనిషిని చులకనగా చూసే జబ్బు ఉండకూడదు. డబ్బు మనిషిని పైకి తేవచ్చు, ఇందులో ఎటువంటి సందేహం లేదు. కానీ మనిషి పైకి వెళ్ళిపోయిటప్పుడు డబ్బులు తీసుకువెళ్లలేడు. ఇందులో ఎటువంటి అనుమానం లేదు. చివరగా ఎవరు గొప్పవారు, డబ్బున్నోడా కాదు, మంచి మనసున్నోడు గొప్పవాడు కదా! నీ డబ్బు ఇతరులకు ఉపయోగపడనప్పుడు, సహాయపడనప్పుడు నీకు ఎంత ఉన్నా ఆ దేవుడు కూడా నిన్ను మెచ్చుకోడు. ఓ డబ్బు లేని వాడిని చులకగా చూడకు, ఉన్నవాడిని గొప్పగా చూడకు, ఇద్దరు తినేది అన్నమే కదా! ఉన్నోడు బంగారాన్ని కాదు లేని వాడు మట్టిని కాదు తినేది. ఇద్దరూ అన్నమునే తింటారు. మన జీవితం ఎప్పుడూ ముగిస్తుందో తెలియదు. డబ్బు కోసం సమయం బంధుత్వాన్ని విడవకుండా డబ్బు బంగారం సంపాదించుట కంటే మంచి పేరు సంపాదించడం మేలు. డబ్బు ఒక దెబ్బతో పోతుంది. గౌరవం ఒక తప్పుతో పోతుంది. మనిషి డబ్బులు ప్రేమిస్తే ఎదుటివారిని చులకనగా చూస్తే దేవుడు మెచ్చుకోడు. మనం చేసే మంచితనం మాత్రం ఎప్పటికీ నిలిచి ఉంటుంది. ధనాపేక్ష సమస్త కీడునకు మూలం.

# హాస్పటల్, పాఠశాలను సందర్శించిన యువజన అధ్యక్షులు నరేష్

**అన్నపురెడ్డిపల్లి జులై 21 నవభూమి:** మండల పరిధిలోని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు ఎలా అందిస్తున్నారని స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి గ్రామంలో వారానికి ఒకసారి వైద్య శిబిరం ఏర్పాటు చేసి రక్త పరీక్షలు వంటివి చేసి వారికి కావలసిన మందులు పంపిణీ చేయాలని డాక్టర్ ప్రియాంక ను కోరారు. అదేవిధంగా మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ గురుకుల బాలురు పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, అదేవిధంగా నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించి అనంతరం వంటలను పరిశీలించారు. ప్రతి పది రోజులకు ఒకసారి మండలంలో వున్న ప్రతి పాఠశాలను సందర్శించి ఏవైనా సమస్యలు వుంటే స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ దృష్టికి తీసుకుపోయి



పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకం విద్యార్థులకు అందించి నాణ్యతమైన విద్యను వారికి బోధించి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల



నాయకులు అహ్మద్ ఖాదర్, అక్బర్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయక్‌ను ఘనంగా సత్కరించిన మాజీ జెడ్పిటిసి దంపతులు



**బూర్గంపాడు జులై 21 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో అంజనాపురం గ్రామ పంచాయతీకి చెందిన బాణావత్ హుస్సేన్ నాయక్ సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకొనిన సందర్భంగా మాజీ జడ్పీటీసీ నివాసంలో బానావత్ హుస్సేన్ నాయక్, కామిరెడ్డి శ్రీలత – రామకొండ రెడ్డి దంపతులలను మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా మండలానికి చెందిన వ్యక్తి బానోత్ హుస్సేన్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. శాలువతో సత్కరించి మెమెంటో అందజేసి ఆశీర్వదించడం జరిగింది. ఇంకా మంచి పదవులు ఆధిరోహిం చాలని, సేవాలాల్ సేనకు అన్ని విధాలుగా తమ వంతు సహాయ సహకారుల అందిస్తామని జెడ్పిటిసి దంపతులు హుస్సేన్ నాయక్ నకు తెలియజేశారు. బూర్గంపాడు మండలానికి చెందిన సహెూదరుడు సేవాలాల్ సేన అధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలియజేశారు. మాకు ఎంతో సన్నిహితమైన సంబంధం కలిగి వుండి స్నేహం కొనసాగుతుందని కొండారెడ్డి తెలిపారు. హుస్సేన్ నాయక్ మంచి మనసు కలిగి అందర్నీ కలుపుకొని పోయే స్వభావం గల వ్యక్తి అని వారు కొనియాడారు. ఆ దేవుడు మంచి ఆయురారోగ్యాలతో పాటు నిండు నూరేళ్లు క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గాదే నర్సిరెడ్డి, కనుకు సీతయ్య, తదితరులు పాల్గొన్నారు

## రాబోయే పంచాయతీ ఎన్నికల్లో నేను సైతం అంటూ విలేఖరి



**తల్లాడ, నవభూమి, జూలై 21:** తల్లాడ గ్రామంలో నివసించుచున్నటువంటి రోబో తల్లాడ మేజర్ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేయుటకు సిద్ధంగా ఉన్నానని నన్ను మీరందరూ ఆదరిస్తే గ్రామంలో ఉన్నటువంటి మొదటి సమస్య కోతుల బెడద, వర్షా కాలంలో డ్రైనేజీలు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవటం, స్ట్రీట్ లైట్లు నిర్వహణ, కూలి పనులు చేసుకుని మహిళలకు రైన్ కోట్లు ఇవ్వడం, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రెండు కాకి షర్టు ఇవ్వటం, క్రీడాకారులకు వాలీబాల్, నెట్, క్రీడాకారులకు టీ షర్ట్స్, మరియు, మండల వ్యాప్తంగా విధుల్లో ఉన్న ప్రతి ఒక్క మీడియా మిత్రునికి డైరీ ,పెన్ను, హెల్మెట్స్, రైన్ కోట్స్, అందువటం జరుగుతుందని. ఈ ఎన్నికలలో ఒక్కసారి నన్ను గెలిపించవలసిందిగా మిమ్మల్ని అందరిని అభ్యర్థిస్తున్నానని విలేకరిగా మండల వ్యాప్తంగా మీ రోబోను అని తెలియజేయడం జరిగింది.

## పినపాకలో పిడుగుపాటుకు మహిళ మృతి



**మణుగూరు జులై 21 నవభూమి ప్రతినిధి:** పినపాక మండలంలో సోమవారం పిడుగుపాటుకు మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. మండలంలోని బోటిగూడెం గ్రామానికి చెందిన కొమరం రమణ (50) పక్కనే పొలంలో నాటు వేస్తుండగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడటంతో పిడుగుపాటుకు అక్కడికక్కడే మృతి చెందిందని తోటి కూలీలు స్థానికులు తెలిపారు.

# ఓయమీర్ పెళ్లి కబురు

■ కోయ భాషలో పెళ్లి పత్రిక ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో



**భద్రాచలం జులై 21 నవభూమి ప్రతినిధి:** కోయ భాషలో పెళ్లి పత్రిక వచ్చేసింది. ఇప్పటివరకు తెలుగులో శుభలేఖలు వేసుకున్న ఆదివాసీలు ఇక తమ వాడుక భాష అక్షర రూపం దాల్చడంతో నూతన సరళికి శ్రీకారం చుట్టారు. ఆదివాసీ వాడుక భాషను లిపి రూపంలో తీసుకొచ్చే ప్రయత్నం చేసిన భద్రాచలం ఐటిడిఎ సఫలీకృతమైందని చెప్పొచ్చు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ గ్రామానికి చెందిన కన్న రాజు అనే ఆదివాసి యువకుడికి భద్రాచలం జగదీష్ కాలనీకి చెందిన పూనే లక్ష్మీ శరణ్యతో ఆగస్టు 3న వివాహం ముహూర్తం ఖరారు చేశారు. ఈ క్రమంలో వీరి వివాహ వేడుక సంబంధించి కళ్యాణ ఆహ్వాన పత్రికను పూర్తిగా కోయ భాషలో ముద్రించారు. ఈ కళ్యాణ ఆహ్వాన పత్రిక చూడముచ్చటగా ఉంది.పందీర్ ముహూర్తం, పెళ్లి మూర్తం, మా సొంత నార్, కబూర్, కరంగానూర్ ఇయాల్ అంటూ...కోయ భాషలో శుభ ఘడియలు, వేదిక, విందు, ఆహ్వానించువారు. ఈ పదాలను పొందుపరిచి భళా..ఆదివాసీ శుభ కళ్యాణ పత్రిక అనేలా రూపొందించారు. కళ్యాణ పత్రిక పై భాగాన భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్ ప్రేరణతో 'కోయ భాషలో పెళ్లి శు భలేఖ అంటూ ముద్రించి పి.ఓ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. సోమవారం ఈ ఆహ్వాన పత్రికను భద్రాచలం ఐటీడీఏ పీవో ఛాంబర్ లో పిఓ రాహుల్ ఆవిష్కరించారు. కోయ భాష దినోత్సవం రోజునే కోయ భాషలో ఉన్న ఈ ఆహ్వాన పెళ్లి పత్రికను ఆవిష్కరించడం గమనార్హం. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ... కోయ భాషలో ఉన్న పెళ్లి పత్రికను చూడటం ఆనందకరంగా ఉందన్నారు. గిరిజనుల మాతృభాషలో లిపి అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఇందుకోసం భద్రాచలం ఐటిడిఏ ఎంతగానో చర్యలు తీసుకుందన్నారు. అంతరించిపోతున్న ఆదివాసి గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు భవిష్యత్తు తరాలకు అందించే ప్రయత్నంలో భాగంగానే భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదివాసీల సంస్కృతిపై ప్రత్యేక అధ్యయనం చేసి ఆదివాసి తెగల ఇలవేల్పుల చరిత్రను సేకరిస్తున్నామన్నారు. నేటితరం గిరిజన బాలబాలికలకు, యువతి యువకులకు వారి భాష పై మక్కువ కలిగేలా ఐటీడీఏ ద్వారా నిర్వహిస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుక, గణతంత్ర దినోత్సవం వేడుక, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా అందించే ఆహ్వాన పత్రికలు, ప్రభుత్వ ఉద్యోగులకు అందించే ప్రశంసా పత్రాలు కోయ భాషలోనే ముద్రించి పంపిణీ చేయడం జరిగిందని పిఓ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు మరియు గిరిజన మహిళలు, పురుషులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో స్ట్రక్చర్ కమిటీ సమావేశం





**కొత్తగూడెం జులై 21 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ సోమవారం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేర్వేరుగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ హుమాయిన్ పాల్గొన్నారు.

ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి. నాగరాజు, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ జి. సీత రామరాజు పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్, జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వీ.నరసింహారావు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, డిజిఎం (ఈ, ఎం) ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, ఏరియా స్టోర్స్ ఇంచార్జ్ లక్షణమూర్తి, ఇంచార్జ్ ఆర్.సి. హెచ్.పి ఎస్.కే.కరీముల్లా, డివైఎస్ఈ(సివిల్) అచ్యుతరామయ్య, మెడికల్ సూపర్డెంట్ ఎం.పరశు రాములు, ఏరియా స్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, డివైపిఎం (పర్సనల్) గోవర్ధన హరీష్, సీనియర్ పిఓలు కె. దేవదాస్, అధికారులు డి కావ్య, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్‌పై మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు



**ఖమ్మం జులై 21 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చించారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై జిల్లా అధికార యంత్రాంగంతో సమావేశం నిర్వహించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ట్రయిల్ రన్‌ని ఈనెల 24వ తేదీన నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రఘునాధపాలెం మండలంలోని చెరువులన్నిటిని నింపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డితో మాట్లాడి తక్షణమే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని దిశా నిర్దేశం చేశారు. ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేపై కోడుమూరు గ్రామం వద్ద ఉన్న హై టెన్షన్ లైన్‌ను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో డైరెక్టర్ లతా వినోదకు సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. నేషనల్ హైవే, ట్రాన్స్ కో అధికారుల సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కోడుమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు పైప్‌లైన్లు వేసి పార్క్ అసరాలకు నీరు అందించాలని ఇరిగేషన్, డీఎఫ్ఓ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగర సుందరీకరణ కోసం అవసరం ఉన్న చోట రహదారుల విస్తరణ చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌తో పాటు రహదారుల విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి ఇళ్లస్థలంతో పాటు ఇంటిని కూడా నిర్మించి ఇవ్వాలని సూచించారు.

## ఫ్రీ జర్నీపై ఆటో డ్రైవర్ల నిరసనలు



**మణుగూరు జులై 21 నవభూమి ప్రతినిధి:** మహాలక్ష్మి పథకంపై ఆటో డ్రైవర్ల నిరసనలు కొనసాగుతున్నాయి. ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం తో తాము ఉపాధి కోల్పోతున్నా మంటూ ఆందోళనలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంపై తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో తాము ఉపాధి కోల్పోతున్నామంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఎన్ని ఆందోళనలు చేసిన పట్టించుకునే లేదు అని మొరపెట్టుకున్నా కరుణించని ప్రభుత్వం. గతంలో ఆటోలను ఎక్కే వాళ్లంతా ఇప్పుడు ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తుండటంతో ఆటోలకు గిరాకీ పెద్దగా లేకుండా పోయిందని, ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం అవుతున్నాయని, వెంటనే మహిళలకు ఫ్రీ జర్నీ పథకాన్ని క్యాన్సిల్ చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యను పరిష్కరించకుంటే రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో తగిన బుద్ధి చెప్తామని తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని కోరారు. ఇందులో భాగంగానే మణుగూరు కూడలి నందు మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాల ఆటో డ్రైవర్లు యూనియన్ నాయకులు ఈ మేరకు రోడ్డెక్కి నిరసనలు చేపట్టడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని రద్దు చేసి తమను ఆదుకోవాలంటూ అధికారులను వినతి పత్రాలు ఇస్తున్నారు.

## భారీ వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి: తాసిల్దార్



**ఎర్రుపాలెం, నవభూమి, జులై 21 :** భారీ వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ మన్నె ఉషా శారద అన్నారు.మండల ప్రజలు సోమవారం, మంగళవారం మండలానికి భారీ వర్ష సూచన ఉన్నదని వాతావరణ శాఖ తెలియ జేస్తున్నందువలన ఈ రెండు రోజులు వాతావరణంలో మార్పులు సంభవించి భారీ ధ్వనులతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంకురిసే సూచన లున్నాయని తెలిపారు.ఎర్రుపాలెం మండ లంలో పిడుగులు పడే అవకాశముందని కూడా వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ప్రజలు, రైతులు,కూలీలు వ్యవసాయ పనులు నిమిత్తము,పశువుల కాపరులు పశువులను మేపే నిమిత్తం,వర్షం పడు తుండగా పొలాల్లో కానీ,చెట్లకింద కానీ, బయట కానీ, నిల్చోవద్దనిఅన్నారు.వాతా వరణం నెమ్మదించే వరకు,భారీ వర్షం కురిసే సందర్భంలో సెల్ ఫోన్,టివి వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకం విషయంలో సైతం జాగ్రత్తగా ఉండాలని కోరారు. ప్రజలుప్రయాణాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని, అత్యవసరమైతే తప్పా ఇంటి నుండి బయటకు రావొద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురయ్యే సందర్భంలో రెవిన్యూశాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు

## బాలానగర్ ఏసిపిని మర్యాదపూర్వకంగా కలిసిన భాస్కర్ రెడ్డి

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి జూలై 21:** బాలానగర్ ఏసిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పింగళి నరేష్ రెడ్డిని తెలంగాణ స్టేట్ ఓసి సంఘం ప్రధాన కార్యదర్శి వై. భాస్కర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏసిపి నరేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని, వారి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు పోలీసులు కృషి చేస్తారని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న
# ఆర్ఎంపీలపై దాడులను ఆపాలి

**కారేపల్లి, నవభూమి ,జూలై 21:** నిత్యం గ్రామాలలో ప్రజలతో మమేకమై జీవిస్తూ ప్రాథమిక వైద్యం చేసుకుని జీవించే గ్రామీణ వైద్యులపై ఐఎంసి,ఐ ఎం ఏ డాక్టర్ల దాడులను ఆపివేసి గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించి స్వేచ్ఛగా గ్రామాలలో వైద్యం చేసుకునే వెసులుబాటు కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లిలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపి,పిఎంపీలకు ప్యారా మెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చేందుకు నిధులు మంజూరు చేసిన శిక్షణ ఇచ్చిన విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పారామెడికల్ బోర్డు కు సరిపడా నిధులు విడుదల చేసి ఆర్ఎంపీపీ ఎంపీలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలనికోరారు.ఎలాంటి రహదారి సౌకర్యంలేని మారుమూల ప్రాంతాలలో సైతం రేయి అనక పగలనక పేద ప్రజలకు సేవా భావంతో అతి తక్కువ ధరకు మారుమూల పల్లె ప్రజలకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న ఆర్.ఎం.పి,పి.ఎం.పిలపై కొంతమంది క్వాలిఫైడ్ డాక్టర్లు కక్ష పూరితంగా వ్యవహరిస్తూ ఎలాంటి వైద్య సేవలు అందించరాదని గ్రామ గ్రామం తిరుగుతూ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను సీజ్ చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆర్ఎంపీలపై దాడులు చేసి క్లినిక్ లను సీజ్ చేస్తే ప్రజల తిరుగుబాటుకు గురికాక తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ వైద్యులకు



గుర్తింపు నివ్వాలన్నారు. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ లక్ష్యం పూర్తి కావాలంటే గ్రామీణ వైద్యులను ప్రభుత్వపరంగా అందించే వైద్య సేవలలో భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులు ప్రజాప్రతినిధులు గ్రామీణ వైద్యుల గుర్తింపు కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి ప్రస్తుతం ప్రభుత్వంలో భాగస్వాములైన మంత్రులు,ప్రజా ప్రతినిధులు గ్రామీణ వైద్యులకు గుర్తింపు వచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జిల్లా అధ్యక్షులు పిట్టల కోరారు. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక వైద్యం మాత్రమే చేస్తున్నారని అలాంటి వారిని స్వేచ్ఛగా గ్రామాలలో వైద్యం చేయించుకోనివ్వాలని ప్రభుత్వ వైద్యాధికారులు క్వాలిఫైడ్ డాక్టర్లకు ఆయన సూచించారు. ఆర్ఎంపీలకు గుర్తింపు ఇవ్వనిచో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేసి పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు దొడ్డా పోట్రాజు, గరిడేపల్లి వెంకటరామయ్య, ఆకారపు రఘు,గణితి సైదులు,శివ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు బుడగ జంగాల కాలనీలో...
# శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్థంభాల తొలగింపు

### ■ నూతన స్థంభాల ఏర్పాటు





**ఖమ్మం రూరల్, నవభూమి, జులై 21:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పదవ వార్డ్( కొత్తూరు) బుడగ జంగాల కాలనీలో సోమవారం విద్యుత్ శాఖ అధికారులు నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. దశాబ్దాల క్రితం గ్రామంలో వేసిన విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి విన్నవించారు. మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వరరావు, శిథిలావస్థలో ఏఈ రామారావు, ఉన్న విద్యుత్ స్తంభాల ప్లేసులో నూతన లైన్మెన్ ల సహకారంతో శిథిలావస్థకు చేరుకున్న విద్యుస్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను మార్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు వీరెల్లి అప్పారావు మాట్లాడుతూ మంత్రికి గతంలో శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల సమస్యను వివరించగానే వారు ఆ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అందులో భాగంగానే విద్యుశాఖ అధికారులు స్తంభాలు మార్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కాంగ్రెస్ మంత్రుల ఫోన్లు ట్యాప్.. కేటీఆర్ సంచలనం!

**ఖమ్మం, నవభూమి, జులై 21:** ఈరోజు ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ అక్కడ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. ప్రస్తుతం కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి లోకేష్‌ను కలిస్తే తప్పేంటీ?.. ఏపీ మంత్రి లోకేష్‌ను కలవలేదు.. కలిసినా తప్పేంటి? అని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. లోకేష్‌తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని.. లోకేష్‌ను అర్ధరాత్రి కలవాల్సిన అవసరం తనకు లేదని అన్నారు.



రేవంత్ ప్రెస్‌మీట్‌కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని సెటైరికల్ పంచ్ వేశారు. మరో ఉద్యమం తప్పదు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అటెన్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.